క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జక్రాన్‌పల్లి: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ అధికారిణి రాజశ్రీ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. జ్వరం ఎక్కువగా ఉంటే రక్తనమునాలను సేకరించి వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. అనంతరం బాలానగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని వైద్య శిబిరాన్ని సందర్శించి సూచనలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, జిల్లా సర్వేలెన్సు అధికారి నాగరాజు, మండల మెడికల్ ఆఫీసర్ రవీందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బుధవారం డీఈవో దుర్గా ప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని విద్యార్థుల వసతిగృహాల పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిసారించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు వారు బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు రఘురాం, అంజలి, నవీన్, కృష్ణ, శివాజీ, స్వామి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు శశిందర్, దామ సునీల్, జగదీశ్, మహేష్, దుర్గాదాస్, గణేష్, హరీష్, రాజేష్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల పంపిణీ



ఇందల్వాయి: నల్లవెల్లి సహకార సంఘంలో రుణమాఫీ పొందిన రైతులకు బుధవారం కొత్తగా రుణాలను చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అందించారు. వైస్ చైర్మన్ రమేష్, సీఈవో తేజాగౌడ్, క్యాషియర్ రాజన్న రైతులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



డిచ్‌పల్లి: ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిచ్‌పల్లి సీఐ మల్లేష్, ఎస్సై ఎండీ షరీఫ్ అన్నారు. డిచ్‌పల్లిలో బుధవారం వారు మండలంలోని ఆయా మతపెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు, అధికారులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ, ఎస్సైలు మాట్లాడుతూ.. గణేశ్ మండపాల నిర్వాహకులకు సూచనలు చేశారు.

సమగ్ర విచారణ చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్‌రూరల్/డిచ్‌పల్లి: వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని రక్షిత మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసి, అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందించారు. అలాగే డిచ్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల సంతకాల సేకరణ చేపట్టారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలు మాట్లాడుతూ.. విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



మానిక్‌బండార్ వద్ద వరదనీటిలో ఆగిన వాహనాలను తోస్తున్న జీపీ కార్మికులు..



జాతీయ రహదారిపై వర్షపునీటిలో వాహనాల రాకపోకలు



ఖానాపూర్- కాలూర్ రహదారిపై నిలిచిన నీటిలో వెళ్తున్న వాహనాలు



దుబ్బ నుంచి బైపాస్‌కు వెళ్లే రోడ్డులో..

రోడ్లపై వరద.. రాకపోకలకు అవస్థ

- వర్షాలకు జలమయమైన రహదారులు
- పలు ప్రాంతాల్లో వంతెనల పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈక్రమంలో భారీగా వచ్చిన వరదనీటితో జిల్లాకేంద్రంతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లోని రహదారులు, వంతెనలు జలమయంగా మారాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే ఇందల్వాయి మండలంలోని గన్నారం చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జాతీయ రహదారికి చేరుకునే మార్గాన్ని అధికారులు మూసివేశారు. దీంతో నల్లవెల్లి, సిర్నాపల్లి, గన్నారం తదితర గ్రామాల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మోపాల్ మండలంలో ముదక్‌పల్లి, కంజర్, మోపాల్, నర్సింగ్‌పల్లి, మంచిప్ప, తదితర గ్రామాల్లో వరి పంట నీట మునిగింది. కంజర్, బాడ్సి పెద్దవాగు, సిర్పూర్‌లో లో లెవల్ వంతెనల పైనుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. మండలంలో అన్ని చెరువులు అలుగులు పారుతున్నాయి. పాంగ్రా, గూపన్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న వాగు శివారులో నివసిస్తున్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. మంగళవారం అర్ధరాత్రి కాలూర్-ఖానాపూర్ మధ్యగల వంతెన పైనుంచి నీరు పారడంతో ట్రాఫిక్‌జామ్ అయింది. వెంటనే రూరల్ ఎస్‌హెచ్‌వో ఆరిఫ్ ఘటన స్థలానికి వెళ్లి వాహనాలను దారిమళ్లించారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

సిరికొండ: భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొండూర్‌లో కాజ్‌వేను, సిరికొండలో దొండ్లవాగు వంతెనను, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను, మైలారంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను, గడ్కోల్‌లో కప్పలవాగు వంతెనను, వాగు ప్రవాహంతో దెబ్బతిన్న పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బ్రిడ్జి నిర్మాణ పనులను వానకాలంలో చేపట్టడంతో అప్రోచ్ రోడ్లు కొట్టుకుపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో ఫోన్‌లో, ఆదర్శ పాఠశాలలో నిలిచిన నీళ్ల గురించి కలెక్టర్‌తో వీడియో కాల్ చేసి సమస్యను వివరించారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, రాజేశ్వర్, లింబాగౌడ్, రంజిత్‌రెడ్డి, గోవింద్, సంజీవ్‌రెడ్డి, బాబురావు, గోపి, మారుతి తదితరులు ఉన్నారు.



సిరికొండ దొండ్లవాగును పరిశీలిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కుమార్, పార్టీ నేతలు



నగరంలోని పూలాంగ్ వాగు వంతెన పైనుంచి ప్రవహిస్తున్న నీటిలో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు



వంతెన వద్ద రాకపోకలు నిషేదించిన దృశ్యం



మానిక్‌బండార్‌లో రహదారిపై నిలిచిన వరదనీరు



కంజర్ లోలెవల్ వంతెనపై నుంచి పారుతున్న వాగు..



గన్నారం గ్రామం వద్ద..




గడ్కోల్ గ్రామం వద్ద..



ఖానాపూర్ వద్ద వాగును పరిశీలిస్తున్న అధికారులు



ఉధృతంగా ప్రవహిస్తున్న బోర్గాం వాగు



నిండుకుండలా మారిన డిచ్‌పల్లి ఖిల్లా చెరువు



అలుగు పారుతున్న బర్ధిపూర్ చెరువు





గూపన్‌పల్లి పునరావాస కేంద్రాల్లో బాధితులు.. వరద బాధితులకు భోజనం అందజేస్తున్న అధికారులు

వర్షాలకు దెబ్బతిన్న పంటలు.. కూలిన ఇళ్లు..



హొన్నాజిపేట్‌లో కూలిన ఇల్లు



ఇందల్వాయి మండలంలో నేలకొరిగిన వరి

సిరికొండ/ఇందల్వాయి/నిజామాబాద్ రూరల్/మోపాల్/ధర్పల్లి/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అలాగే పలు గ్రామాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయి. దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. పంటనష్టం అంచనా వేసినట్లు తెలిపారు.



పడకల్ గ్రామంలో కూలిన ఇల్లు

వరద ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

నిజామాబాద్‌అర్బన్: నగరంలో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమాయమయ్యాయి. ప్రధాన రోడ్లు, డ్రెయినేజీలు, కాలువలు వరదనీటితో ఉప్పొంగాయి. ఈక్రమంలో బుధవారం నగరంలోని ఆయా ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ మకరందు పర్యటించారు. రోడ్లపై నిలిచిన వరద నీటిని క్లియర్ చేసేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గూపన్‌పల్లిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.



వరద ప్రాంతంలో పర్యటిస్తున్న మంద మకరందు

వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



నగరంలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: భారీ వర్షాల కారణంగా నగరంలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందించి, ఆదుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లిలో పసికంటి రాజేష్ ఇల్లు కూలిపోవడంతో బుధవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో భారీ వర్షాలకు ఎన్ని ఇళ్లు కూలిపోయాయో ఆర్డీవో వద్ద సమాచారం లేకపోవడం సరికాదని మండిపడ్డారు. వెంటనే నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్‌సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే బాధిత కుటుంబాలకు, అర్హులైన ప్రజలకు మంజూరు చేయాలన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, తనవంతు ఆర్థిక సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. నాయకులు పల్నాటి కార్తీక్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, భాను, సురేష్, సుగంధం హరీష్, భాస్కర్, మఠం పవన్, ముందాడ పవన్, కృష్ణ, బాబీసింగ్ పాల్గొన్నారు.

వారియర్ స్టడీ సర్కిల్ ప్రారంభం..

నగరంలోని బస్టాండ్ పరిసరాల్లో 'వారియర్స్ స్టడీ సర్కిల్'ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం ప్రారంభించారు. వివిధ పోటీ పరీక్ష కోసం ప్రతిరోజు తరగతులు, గ్రాండ్ టెస్టులు, ఫిజికల్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ రమాకాంత్ కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొనారు.

నగరంలో షబ్బీర్ అలీ పర్యటన



ఖలీల్‌వాడి: నగరంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ పర్యటించారు. పలు ప్రాంతాల్లో వరద బాధితులను పరామర్శించారు. ఇటీవల డ్రెయినేజీలో అనన్య నే బాలిక పడి మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.4లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం భారతీరాణి కాలనీని సందర్శించి, ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టుకోవడానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కొజా కాలనీ ప్రైమ్ స్కూల్లో షబ్బీర్‌అలీని మైనారిటీ నాయకులు సన్మానించారు. అనంతరం ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లపై సంబురాలు చేసుకున్నారు. 9వ డివిజన్ ఇన్‌చార్జి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

కాన్వాయ్‌లో ప్రమాదం..

నగరంలోని ఆనంద్ నగర్‌కు వెళుతున్న షబ్బీర్‌అలీ కాన్వాయ్‌లో ఓ కారు సడెన్‌గా బ్రేక్ వేసింది. దీంతో కార్లు ఢీకొనడంతో స్వల్పంగా దెబ్బతిన్నాయి.



పోలీసులకు సమాచారం ఇవ్వాలి

సిరికొండ: గ్రామాల్లో వినాయక మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలకు భద్రత ఇవ్వడానికి, పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం కోసం పోలీసులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడానికి నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు.

ధర్పల్లిలో వైద్య శిబిరం

ధర్పల్లి: మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు వృద్ధులకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి నారాయణరావు, ఫార్మసిస్ట్ పురుషోత్తం, మాధవి మురళి, జయరాజు తదితరులు ఉన్నారు.



మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సింగ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)


24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	68,268	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	45	70
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు)- 1.00. 4.10. 7.20. 10.30
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-12.45,7.05 గబ్బర్‌సింగ్(తెలుగు)- 4.10 కమిటీకుర్రోళ్లు(తెలుగు)-10.30
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,4.20, 10.30 గబ్బర్‌సింగ్(తెలుగు)- 1.25,7.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తంగలాన్(తెలుగు)-11.50 సరిపోతు శనివారం-3.10,6.45,10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45, 10.00
స్క్రీన్-3	కాలం రాసిన కథలు - 10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)-1.10, 10.45 నేను కీర్తన (తెలుగు) - 4.25 ఆయ్ (తెలుగు) - 7.40
స్క్రీన్-4	సీతారాం సీత్రాలు (తెలుగు) - 9.40 సరిపోదా శనివారం (తెలుగు) - 12.30 తంగలాన్ (తెలుగు) - 4.05 డిమోంటీకాలనీ-2 -7.25,10.35
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ రూరల్: మండలంలోని కొత్తపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామాగౌడ్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ఈగ గంగారెడ్డి పరామర్శించి ఓదార్చారు. కృష్ణారెడ్డి, ఉన్నారు.

యోగాకేంద్రం ప్రారంభం



నిజామాబాద రూరల్: గుండారం గ్రామంలోని మోటాడిరెడ్డి కల్యాణమండపంలో బుధవారం పతంజలి యోగా కేంద్రం ఆధ్వర్యంలో యోగా కేంద్రం ప్రారంభించారు. యోగా రత్న ఎక్కొండ ప్రభాకర్ గ్రామస్తులతో యోగా ఆసనాలు చేయించారు. అనంతరం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, కిషన్, పద్మ, సంతోష్, రంజిత్, ఒడ్డెన్న, బోజన్న, సాయిరెడ్డి, రాజారెడ్డి సాయారెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో వర్షం నీరు భారీగా నిలవడంతో వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తారాచంద్ తెలిపారు. పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి వినీల్ ఉన్నారు.

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

సిరికొండ: రాష్ట్రంలో భారీ వర్షాలతో మృతి చెందిన కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు యాభై వేల పరిహారం చెల్లించాలన్నారు.

ఘనంగా తైక్వాండో దినోత్సవం



నిజామాబాద్‌నాగారం: వినాయక్‌నగర్‌లోని బస్వాగార్డెన్‌లో బుధవారం తైక్వాండో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్రీడాకారులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. తైక్వాండో చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య, కోచ్ మనోజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో రైతుల వివరాల నమోదు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో రుణమాఫీ కాని రైతుల వివరాలను బుధవారం వ్యవసాయశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఏవో దేవిక, అధికారులు సుభాష్య, శివ తదితరులు పాల్గొన్నారు.